

# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 04 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.25 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4
















# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 04 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.25 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# దేవుడిచ్చిన దేహము

1. టైర్లు నడిపినప్పుడు అరిగిపోతాయి, కానీ మీ పాదాల అరికాళ్ళు జీవితాంతం పరిగెత్తిన తర్వాత కూడా కొత్తగా ఉంటాయి.
2. శరీరం 75% నీటితో తయారవుతుంది, అయినప్పటికీ లక్షలాది రంధ్రాలు ఉన్నప్పటికీ, ఒక్క చుక్క కూడా లీక్ అవ్వదు.
3. ఆసరా లేకుండా ఏ వస్తువు నిలబడదు, కానీ శరీరం దాని సమతుల్యతను కాపాడుకుంటుంది.
4. ఛార్జింగ్ లేకుండా బ్యాటరీ పనిచేయదు, కానీ గుండె పుట్టుక నుండి మరణం వరకు నిరంతరం కొట్టుకుంటుంది.
5. ఏ పంపు శాశ్వతంగా పనిచేయదు, కానీ రక్తం జీవితాంతం శరీరం గుండా నిరంతరం ప్రవహిస్తుంది.
6. ప్రపంచంలోని అత్యంత ఖరీదైన కెమెరాలు కూడా పరిమితం, కానీ కళ్ళు ప్రతి దృశ్యాన్ని వేల మెగాపిక్సెల్‌ల నాణ్యతతో సంగ్రహించగలవు.
7. ఏ ప్రయోగశాల ప్రతి రుచిని పరీక్షించలేదు, కానీ నాలుక ఎటువంటి పరికరాలు లేకుండా వేల రుచులను గుర్తించగలదు.
8. అత్యంత అధునాతన సెన్సార్లు కూడా పరిమితం, కానీ చర్మం ప్రతి చిన్న అనుభూతిని గ్రహించగలదు.
9. ఏ పరికరం ప్రతి శబ్దాన్ని ఉత్పత్తి చేయదు, కానీ గొంతు వేల శబ్దాలను ఉత్పత్తి చేయగలదు పౌనఃపున్యాలు.














# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్





**మంగపేట మండలంనివాస్ న్యూస్ నవంబర్24**

సోమవారం మంగపేట మండలం లోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మంగపేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 419 సంఘాలకు 32 కోట్ల 72 లక్షల 50 వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం మంగపేట మండల పరిధిలోని 55 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం మంగపేట లోని కస్తూరిభాయి మహిళా మండలి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు మంత్రి సీతక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు,

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. లతో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి ఓ వసంత రావు, తహసిల్దార్, ఎంపి డి ఓ, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కోటి ఐదు లక్షలు రూపాయలతో ఐదు సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**మంగపేట మండలం నివాస్మిస్ నవంబర్ 24**

మంగపేట మండలం కమలాపురంలో కోటి అయిదు లక్షల రూపాయలతో అంతర్గత5 సీసీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ కొబ్బరికాయ కాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు







# ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలను మూసివేయాలి

**సేవాలాల్ విద్యార్థి సేన ఏ బి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుల నాయకుల డిమాండ్ సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

**ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

**సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో సేవాలాల్ విద్యార్థి సేన ఏ బి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది**

హనుమకొండ జిల్లా పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ అనుమతి పొందిన పత్రాలు ప్రకారం కాకుండా ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ అనుమతులు పొందిన పత్రాలు ప్రకారం కాకుండా స్కూలు బోర్డులపై ఐఐటి నీట్ డీజీ ఒలంపియాడ్ ఈటెక్నో స్మార్ట్ ఇంటర్నేషనల్ మరియు పబ్లిక్ ప్రైమ్ లాంటి తోక పేర్లు తగిలించుకొని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను నిలువున దోచుకుంటున్నారు ట్రస్టులు సొసైటీల పేరుతో నడిపే ఈ పాఠశాలల్లో సంబంధిత అధికారులు ఆడిట్ చేయకపోవడంతో కోట్ల రూపాయల దందాకు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్పడుతున్నారు తక్షణమే స్పందించి విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ పాఠశాలల్లో వసూలు చేసిన ఫీజులన్నింటిని ఆడిట్ చేయించాలని డిమాండ్ చేస్తున్నాము పాఠశాలలో విద్యను బోధిస్తున్న టీచర్లకు విద్యార్థి ల వద్ద నుండి వసూలు చేసిన ఫీజుల నుండి 50% వారి వేతనాలు అలాగే వారికి పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లో చేయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వారికి కనీస వేతనాలు ఇతర ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించకుండా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు మోసం చేస్తున్నాయి సేవా రంగంలో ఉండవలసిన పాఠశాలలను వ్యాపార కేంద్రంగా మార్చి వేశారు ఈ పాఠశాలలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రౌండ్ గాని ఫైర్ సేఫ్టీ గాని విద్యార్థులకు నిబంధనల ప్రకారం వాష్ రూమ్ లో కూడా లేని దుస్థితి నెలకొంది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే పాఠశాల పరిధిలోనే ఒక క్లాస్ రూమ్ లో స్టోర్ ను ఏర్పాటు చేసి పుస్తకాలు యూనిఫామ్స్ స్టేషనరీ లాంటివి బలవంతంగా ఇష్టం వచ్చిన రేట్లకు అమ్మకాలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయలు దోచుకుంటున్నాయి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటివన్నీ ఎలా చేస్తారని ప్రశ్నించడానికి వెళ్లే విద్యార్థి సంఘాలకు మరియు సామాజిక కార్యకర్తలని జర్నలిస్టులపై ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారు హిస్టరీ దుర్భాషలాడుతూ దాడులు చేస్తున్న పరిస్థితి ఎదురవుతుంది ఇంత జరిగినప్పటికీ సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు ఎక్కడో ఒక పాఠశాలను సీజ్ చేసి చేతులు దులుపుకునే పరిస్థితి ఉంది నిరుద్యోగంతో పాఠశాలలు పెట్టుకుంటున్నామని మొసలి కన్నీరు కార్చి యాజమాన్యాలకు ఒకే పేరుతో సుమారు ఒకటి నుండి మూడు బ్రాంచ్లను నెలకొల్పుకుంటూ నియమ నిబంధనలను పాత్ర వేస్తున్నాయి ఇలాంటి పాఠశాలలను సేవాలాల్ విద్యార్థి సేన మరియు ఏ బి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు గుర్తించి విద్యాసంస్థల ప్రైవేటు విద్యాసంస్థల పేర్లను పేర్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారికి అందివ్వడం జరిగింది ఇట్టి పాఠశాలలపై తక్షణమే ఎంక్వయిరీ చేసి వాటి అనుమతులు రద్దుచేసి ఎన్ని సంవత్సరాలు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ నిర్వహిస్తున్న పాఠశాలలను తక్షణమే ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి ఈ యాజమాన్యాలపై క్రిమినల్ చీటింగ్ కేసులను నమోదు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మరియు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ డిమాండ్ చేశారు లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధిత విద్యాశాఖ

అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ నాయక్ వివిధ విద్యార్థి సంఘ నాయకులు అంబాల అనిల్ ఉదయ్ కిరణ్ రాజ్కుమార్ చరణ్ కళ్యాణ్ సాయి సురేష్ తదితరులు



## డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఓం ప్రకాష్ గౌడ్



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 24 మేడ్చల్ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ను నాగారం మున్సిపాలిటీ మాజీ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు గండి ఓం ప్రకాష్ గౌడ్ సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన వజ్రేష్ యాదవ్‌కు ఓం ప్రకాష్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వజ్రేష్ యాదవ్‌కు హామీ ఇచ్చారు.

## 150 పడకల ఆసుపత్రికి రహదారి ఏర్పాటు పరిశీలన



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర పాడి పశు సంవర్ధక, క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచన మేరకు మక్తల్ పట్టణ శివారులో నిర్మాణం చేపడుతున్న 150 పడకల ఆసుపత్రికి రహదారి పనులను రెవెన్యూ అధికారులు సర్వేయర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా రానున్న భారత్ మాల రోడ్డు తో పాటు మొత్తం ఐదు లింకు రహదారులను 150 పడకల ఆసుపత్రికి అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వాకిట శ్రీహరి చెప్పారని తెలియజేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 150 పడకల ఆసుపత్రికి నియోజవర్గ ప్రజలు చేరుకునేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా, అన్ని వైపులా నుంచి సజావుగా రాకపోకలు సాగించేలా రహదారుల ఏర్పాటు చేపడుతున్నామని అన్నారు. పరిశీలించిన వారిలో అధికారులు , సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అమ్మితే క్రిమినల్ కేసులు: హౌసింగ్ కార్పొరేషన MD



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ : ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అమ్మితే లబ్ధిదారులపై POT యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ MD పీవీ గౌతమ్ హెచ్చరించారు. అమ్మిన ఇళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఇళ్లను అద్దెకు ఇచ్చినా కేటాయింపులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. GHMC పరిధిలో ఇప్పటికే సర్వే పూర్తయ్యిందని, త్వరలో జిల్లాల్లో కూడా పరిశీలిస్తామని చెప్పారు. కొల్లూరు, రాంపల్లిలో కొన్ని ఇళ్లను 20-50 లక్షలకు అమ్ముతున్నట్లు గుర్తించామని తెలిపారు.

## ప్రముఖ నటుడు ధర్మేంద్ర కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర(89) కన్నుమూశారు. కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇవాళ తుదిశ్వాస విడిచినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించేందుకు ఆమిర్ ఖాన్ సహా పలువురు నటులు చేరుకున్నారు. ఐకానిక్ 'షోలే'తో సహా 300కు పైగా చిత్రాల్లో ధర్మేంద్ర నటించారు. 1997లో ఫిలింఫేర్ జీవిత సాఫల్య పురస్కారం, 2012లో పద్మభూషణ్ అందుకున్నారు.

## వీడియో కాన్ఫరెన్సులో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రేపు బుధవారం (25వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఒకేసారి నిర్వహిస్తామని తెలిపారు.








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 24 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. ఈ నెల 25వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఒకేసారి నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెసులో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రేపు బుధవారం (25వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఒకేసారి నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆర్థిక) సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మరియు ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు ముందుగానే సమాచారం అందించడం ద్వారా వారితో సమన్వయం చేసుకుంటూ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఘనంగా ఏర్పాట్లను నిర్వహించాలని ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ చొరవ రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇప్పటికే రెండు మూడు దశల్లో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని, ఈ నెల 25వ తేదీన మహిళా సంఘాలకు మరో పెద్ద ఎత్తున పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేయడం పట్ల డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు అందుకోవడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన అన్నారు.ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను ప్రత్యేక శ్రద్ధ మరియు సమన్వయంతో విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను ఆయన అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డిఓ సాంబశివరావు, హౌజింగ్ పిడిరమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు భారీగా డ్రగ్స్. చెక్ పెట్టిన పోలీసులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

డ్రగ్స్ విక్రయాలపై ఎస్ఓటీ మాదాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఒకేసారి 3 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎనిమిది మంది డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్ అయ్యారు. నార్సింగి, చందానగర్ , కొల్లూర్ లిమిట్స్‌లో డ్రగ్స్ విక్రయాలు చేస్తున్న పెడ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి పరిధిలో 4.5 గ్రాముల హెరాయిన్ విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గోపినగర్ వద్ద బస్సులో డ్రగ్స్‌ను తీసుకు వస్తున్న ముఠాను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో ముగ్గురిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 15 గ్రాముల ఎం డి ఎం ఏ, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ ఈవెంట్‌ను




టార్గెట్‌గా పెట్టుకొని డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తోంది ముఠా. మొత్తం ముగ్గురు సభ్యుల ముఠాను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# లావుడియా సెహ్వాగ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ సెహ్వాగ్.





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హనుమకొండ జిల్లా నవంబర్ 24 హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో నీ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ కుమారుడు లావుడియా సెహ్వాగ్ చోహన్ జన్మదిన సందర్భంగా తల్లితండ్రులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, సెహ్వాగ్ అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. స్వచ్ఛంద సంస్థ ద్వారా సెహ్వాగ్ జన్మదిన సందర్భంగా నిర్వహించడం జరిగింది. లావుడియా తారాబాయి, లావుడియా శారద రాము నాయక్ రిటైర్డ్ హెడ్మాస్టర్, రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, లావుడియా జ్యోతి బాలునాయక్, చాందీ దాసు నాయక్, సరోజన, విజయ రఘురాం, లావుడియా వనిత గోవర్ధన్, కళ్యాణ్ అమెరికా నుండి లావుడియా శ్రవణ్ కుమార్, సరిత గణపతి, సునీత సునీల్, కల్పన గోపాల్ నాయక్, సంధ్య సందీప్, కుమారి రాజు నాయక్, కవిత జైపాల్, సుజాత ఉదయ్ సింగ్, సరిత జెల్ సింగ్, మమత సంతోష్, రాహుల్ సింగ్, రాజు నాయక్, రాందాస్, అరుణ రాజన్న, లలిత కరణ్ నాయక్, లలిత, ఫుల్ బంద్, సంపూర్ణ, రాను నాయక్, చాందీ కసనా నాయక్, సునీత, కార్తీక్, హారిక, కోర్ర విమల జట్ మాల్, ప్రమోద్, పోరిక వనిత రవినాథ్, ధరణి, ధన్ రాజ్ నాథ్, మౌనిక మురళి, హాసిని, చైతన్య రాథోడ్, అర్జున్ రాథోడ్, మానస రవి , రాధిక బాలు నాయక్, శశికాంత్, సరిత విక్రమ్ సింగ్, అరుణ, చిట్టి, శారద, రజిత కిరణ్, భవాని కిషోర్, సునీత మోహన్ నాయక్, జాను తిరుపతి, స్వర్ణ వినోద్, సుమ ప్రసాద్, రాజేశ్వరి విజయ్, సుజాత చిన్ని, అనుష పాప, బోడ బాలమణి రాజేందర్, బుజ్జి లక్ష్మణ్, కమల రమేష్, సునీత వెంకటేష్, నీల శీను, ఝాన్సీ యాకుబ్, రజిత రవీందర్, అరుణ రవీందర్, బిల్డర్ రాధా రాజు నాయక్, కరంతోట్ తిరుపతి, లకావత్ సుమన్, హాట్కర్ రజిత రాజన్న, అజ్మీర ఆనందా దేవి రవి నాయక్, అజ్మీర వసంత చీమన్, మాలోత్ సునీత హనుమంతు, వేణు, కిరణ్, రాజేష్, వెంకటేష్, సురేష్, అనిల్, పృథ్వీరాజ్, నందిని, అక్షిత్ రాజ్, శ్రీవిద్య, శ్రీకాంత్, లలిత వెంకన్న, సునీత రవీందర్, కిషన్, వెంకన్న, శంకర్, తిరుపతి, గోవర్ధన్, దీపిక రాజేష్, జశ్విన్, శిరీష రాందాస్, లావణ్య చరణ్, బాలాజీ రాజేశ్వరి, మహేశ్వరి లక్ష్మణ్, గీతా కిరణ్, ఎస్ పి నాయక్ సింగర్, చిటపట కరుణాకర్ సింగర్, అశ్విని రాథోడ్, నిర్మల సింగర్, శ్యామల, బిక్షు నాయక్ సింగర్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, వనిత రాజు నాయక్ టీచర్, సరోజన బలరాం నాయక్, అరుణ తులసి రామ్, డాక్టర్ శ్రీరామ్, మాధవి సందీప్ కుమార్, కమల మధు, వందన సంతోష్, కృష్ణవేణి విఠల్ కుమార్, డాక్టర్ లలిత శ్రీనివాస్, వివిధ పత్రిక సీఈవోలు జర్నలిస్టు మిత్రులు రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు మొదలైన వారు లావుడియా సెహ్వాగ్ చోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న లావుడియా పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ సెహ్వాగ్ మీ ఆశీస్సులు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాకు విషెస్ తెలిపిన బంధుమిత్రులకు రాజకీయ నాయకులకు వివిధ పార్టీ కుల సంఘాల నాయకులకు ప్రత్యక్షంగా ఫోన్ కాల్ చేసిన విషెస్ చెప్పిన అందరికీ వాట్సాప్ లో మెసేజ్ ద్వారా తెలిపిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మీడియా మిత్రులకు సింగర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్న లావుడియా సెహ్వాగ్, అల్లావుడియ పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న కుటుంబ సభ్యులు

# డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్‌కు నాగారం కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు





నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 24 మేడ్చల్ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ను నాగారం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వజ్రేష్ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సందర్భంలో పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరెడ్డి,

మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,

ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకుల హామీ:

కొత్త బాధ్యతలు చేపట్టిన వజ్రేష్ యాదవ్‌కు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని నాయకులు హామీ తెలియజేశారు.

ఆయన నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకంతో అభినందనలు వ్యక్తం చేశారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 126 ) ఫిర్యాదులు అందాయన్నారు.







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 24 ప్రతినిధి:- జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్ట ర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 126 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# హిడ్మా ఎన్‌కౌంటర్ పై అనుమానాలు..

## ఎన్ హెచ్ఆర్ సి కి ఫిర్యాదు..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తూ న్యాయవాది కె విజయ్ కిరణ్ జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. ఎన్‌కౌంటర్ ఫేక్ అయ్యే అవకాశంపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నంబర్లు 52/2025, 53/2025లో అనుమానాస్పద అంశాలున్నాయని, NHRC మార్గదర్శకాల ప్రకారం పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, దర్యాప్తు తటస్థంగా జరగలేదని ఆయన ఆరోపించారు. ఫేక్ ఎన్‌కౌంటర్ అయితే ప్రభుత్వ తప్పిదమని వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఏటిడిఓ చంద్రమోహన్.



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఏఎస్ మరియు డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ జి.అశోక్ ఆదేశాల మేరకు.. రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలలో పాల్గొనబోయే క్రీడాకారుల కోసం శిక్షణ శిబిరాన్ని సోమవారం క్రీడా పాఠశాల కిన్నెరసానిలో ఏటిడిఓ చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా గిరిజన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందుతాయని అన్నారు. శిబిరంలో బాలురు 124 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. వాలీబాల్,కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్,క్యారంస్,ఆర్చరీ, టెన్నికాయిట్, చెస్ వంటి క్రీడాంశాలలో శిక్షణ అందిస్తున్నారు. ఈ శిబిరం ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు కిన్నెరసాని క్రీడా పాఠశాల ప్రాంగణంలో కొనసాగనుంది.అనంతరం డిసెంబర్ 3, 4, 5వ తేదీల్లో ఎటూరు నాగారం ఐటిడిఏ పరిధిలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలలో పాల్గొంటారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఎఎస్ఓలు కొమరం వెంకటనారాయణ,సోయం నాగేశ్వరరావు, క్రీడా పాఠశాల పీడీఎస్ బాలసుబ్రమణ్యం, పాఠశాల హెచ్ ఎం యన్ .చందు పాల్గొన్నారు.అలాగే వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, శిక్షకులు వి. వెంకన్న, పి.రాంబాబు, ఐ. గోపాలరావు,బి.మోతిలాల్, ఎస్. వీరభద్రం,ఎన్.బాబురావు,సంపత్, డి.అంజి,వాసు,సంజిత్ మండల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన అన్నపురెడ్డిపల్లి బీసీ బాలుర కళాశాల విద్యార్థులు

## అభినందించిన స్పెషల్ ఆఫీసర్ ఎస్.కే బురాన్






**నివాస్ న్యూస్ అన్నపురెడ్డిపల్లి**

స్థానిక అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర డిగ్రీ / జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆరుగురు జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో తమ ప్రతిభను కనబరిచి నిలిచిన ఈ విద్యార్థుల పేర్లను కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్.కే. బురాన్ వెల్లడించారు. ఎస్ జి ఎఫ్ అండర్ -19 విభాగంలో ఎం.యశ్వంత్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం హ్యాండ్ బాల్,టి. లసాయిరాం బైపిసి ద్వితీయ సంవత్సరం వాలీ బాల్ మరియు ఎస్ జి ఎఫ్ ఐ అండర్- 17 విభాగంలో ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు జే.ప్రజ్ఞాన్, బి.హరీష్ సాఫ్ట్ బాల్, ఎ.వీరభద్ర ఖో ఖో,టి.విష్ణు హ్యాండ్ బాల్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ ఎస్.కే. బురాన్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుంది.కళాశాలకే కాదు, తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తీసుకురావాలనీ అన్నారు.అదేవిధంగా విద్యార్థులను రాష్ట్ర స్థాయి వరకు నడిపించడంలో కీలక పాత్ర పోషించిన పీడీ డాక్టర్ రఘువరన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ.టి.పి శ్రీకాంత్,డిప్యూటీ వార్డెన్ మధు,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ తోనే సాధ్యం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా మక్తల్ పట్టణంలోని 12వ వార్డు లో లక్ష్మీ అనే అర్హురాలికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్స్ అందజేసి గ్రౌండింగ్ చేసి ముగ్గు వేయడం జరిగింది ఈ సందర్భంగా అర్హురాలు రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు హసాముద్దీన్, ఆత్మూరు వెంకట్ రెడ్డి, వాట్ ఆఫీసర్ మహేశ్వరి పాల్గొన్నారు

# కృష్ణ.మండల.కేంద్రంలో.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి షేక్ సర్ఫరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండల కేంద్రంలోని కృష్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం. ఐకేపీ ఏపీఎం వారి సహకారంతో మండల సమాఖ్య మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగినది.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఆర్ఓ. శ్రీనివాస్,ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప గౌడ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుకు షేక్ సర్ఫరాజ్ , కృష్ణ గ్రామ అధ్యక్షులు సిద్రాం,విఓఏ లక్ష్మి బాయ్ మాజీ సర్పంచ్ రాధ , ఆర్ ఐ శ్రీనివాస్ , జీపీ ఓ తిరుపతి రెడ్డి,జి పి కార్యదర్శి నర్సింహ, ఈరన్న ,తిమ్మన్న , మహేష్ , మహిళలు పాల్గొన్నారు.

# తుపానుగా వాయుగుండం!



మరావతి బ్యూరో : దక్షిణ అండమాన్ సముద్రంలో మలేసియా, మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఈ మేరకు సోమవారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ అండమాన్ సముద్రంలో ఈ నెల 25న వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. రానున్న 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని వివరించింది.

# మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంత్రిపై తీవ్ర విమర్శలు.



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నారాయణపేట జిల్లా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్త్రీలను కించపరుస్తూ మాట్లాడతారా వాష్ రూమ్స్ అనే పదం పలకడానికి రాదా అంటూ ప్రశ్నించారు. వినాయకుడు దుర్గామాత బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువు పక్కన టాయిలెట్స్ కడతారా... ఆ టాయిలెట్స్ మురుగంత ఎక్కడికి వెళుతుంది.. అవి తిన్న చేపలు ఏమవుతాయి... ఆ చేపలను మళ్లీ ఎవరు తినాలి అంటూ ఎదురు దాడికి దిగారు. యూత్ ని వెధవలు అంటారా ఎవరు వెధవలు అందరికీ తెలుసు మీరే పెద్ద వెధవలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ నుంచి మంత్రిదాకా వెలగబెట్టిన పదవుల్లో ఎంతవరకు మక్తల్ నియోజకవర్గం చేశారు చూయించండి అంటూ అల్టిమేట్ ఇచ్చారు. అభివృద్ధికి రమ్మన్న ఎక్కడికి రమ్మంటే అక్కడికి సై అంటే సై అన్నారు. చెరువు కట్టపై కూర్చుని మాట్లాడుదాం రా అంటూ సవాల్ విసిరారు. చెరువు కట్టపై జరుగుతున్న నిర్మాణాలకు ఎటువంటి శాఖల నుండి అనుమతులు లేవని తేల్చి చెప్పారు. రైతులకు మద్దతుగా సంఘీభావం తెలిపితే కేసులు నమోదు చేస్తారా ఇదేం అరాచకం అని ప్రశ్నించారు. మీరు రూలింగ్ లో లేనప్పుడు ధర్నాలు చేస్తే టిఆర్ఎస్ పార్టీ అలానే చేసిందా అని ప్రశ్నించారు. అనవసరంగా మాట్లాడితే మాట పడబోమని హెచ్చరించారు

# గిరిజన కుటుంబాలకు పథకాలు చేరేలా కృషి చేయాలి : ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ఐఏఎస్





**నివాస్ న్యూస్ భద్రాచలం**

అర్హులైన గిరిజన కుటుంబాలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేటట్లు యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన గిరిజన దర్బార్‌లో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన ఆయన, వాటిని ఆన్లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపిస్తూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వ్యక్తిగత, భూ, ఆరోగ్య, విద్య, స్వయం ఉపాధి, పెన్షన్లు, వ్యవసాయానికి విద్యుత్, బోర్‌లు, శిక్షణ, రుణాలు, రోడ్ల వంటి సమస్యల పరిష్కారానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో అభ్యర్థనలు సమర్పించారని తెలిపారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి,ఏడిఎంహెచ్ ఓ సైదులు,ఏవో సున్నం రాంబాబు,డిటిఆర్ ఓ ఎఫ్ ఆర్. లక్ష్మీనారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్,ఏపీవో పవర్ వేణు,పీవిటీజీ అధికారి గన్యా,మేనేజర్ ఆది నారాయణ,హెచ్ఈఓ లింగానాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ మరియు వివిధ శాఖల సిబ్బంది మోహన్,భార్గవి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ ఈసీఐఎల్( శిల్పా నగర్) లో నిర్వహించిన కిడ్స్ మారాథోన్ 2025 . ఈ కార్యక్రమం ఆరోగ్యం, అనుభూతి, సమాఖ్యత అనే విలువలను పెంపొందించే విధంగా ఒకే వేదికపై ఈ అద్భుతమైనటువంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.....











నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ ఈసీఐఎల్( శిల్పా నగర్) లో నిర్వహించిన కిడ్స్ మారాథోన్ 2025 . ఈ కార్యక్రమం ఆరోగ్యం, అనుభూతి, సమాఖ్యత అనే విలువలను పెంపొందించే విధంగా ఒకే వేదికపై ఈ అద్భుతమైనటువంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆశ్రయ ఆకృతి మరియు రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ తో కలిసి నిర్వహించిన ఈ మారాథోన్ సంకేత భాష పై అవగాహన పెంపొందించడం మరియు పిల్లల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం అనే రెండు అంశాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ బి. విజయేశ్వర్ రెడ్డి మరియు స్పోర్ట్స్ అచీవర్ కిషోర్ మరియు ఆశ్రయ ఆకృతికి ప్రాతినిధ్యం వహించిన శ్రీమతి ధరణి ఈ కార్యక్రమాన్ని మరింత బలపరిచింది. రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు నృపేష్ టంగుటూరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సాహంతో ప్రారంభమైన ఈ మారథాన్ చిన్నారులను ఉత్సాహం, కేరింతలతో పరుగులు పెట్టేలా చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి సరితా రెడ్డి గారితో పాటు ఉపాధ్యాయులు, వాలంటీర్స్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ అందమైన కార్యక్రమంలో భాగస్వాములైన ఆశ్రయ ఆకృతి మరియు రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ శ్రీమతి సరిత రెడ్డి గారు ప్రసంగించారు. మారథాన్లో పాల్గొని ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ సరితా రెడ్డి, ముఖ్య అతిథి కే. శివ కిషోర్ మరియు డాక్టర్ విజయేశ్వర్ రెడ్డి మెడల్స్ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయ ఆకృతి టీం నరేష్ టంగుటూరి ప్రెసిడెంట్,నవ్య బన్నూరు, పవన్ కుమార్ మరియు రోటరాక్ట్ క్లబ్ స్పోర్ట్స్ డైరెక్టర్ కీర్తి, సాత్విక్, అమిత్ శెట్టి, నవీన్ యాదవ్, రూప సాయి కిషోర్ పాల్గొన్నారు.

# కబడ్డీ, కోకో రాష్ట్ర జట్టులో మెరిసిన కిన్నెరసాని గురుకుల విద్యార్థులు..



**నివాస్ న్యూస్ పాల్వంచ రూరల్**

భద్రాద్రి జిల్లా స్థాయి కబడ్డీ, కోకో అసోసియేషన్ గేమ్స్ సెలెక్షన్లు ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించారు. ఈ ఎంపికల్లో కిన్నెరసాని గురుకుల విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం గర్వకారణం. 10 తరగతి విద్యార్థి డి. మొతేష్ జూనియర్ కబడ్డీ స్టేట్ మీట్‌కు ఎంపికయ్యాడు. అదేవిధంగా 10 వ తరగతి విద్యార్థి ఎన్. మహేందర్, 9వ తరగతి విద్యార్థి కే. సందీప్ జూనియర్ కోకో రాష్ట్ర జట్టులో స్థానాన్ని దక్కించుకున్నారు. కబడ్డీ జట్టు పోటీలు డిసెంబర్ 5, 6, 7 తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్నాయి. కోకో రాష్ట్ర జట్టు పోటీలు ఈ నెల 27, 28, 29 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించబడనున్నాయి. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి. తిరుపతి, పి.ఇ.టి.రాకేష్, పి.డి.నాగార్జున సహా ఉపాధ్యాయులు అభినందించారు. వీరు రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ చూపించి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రేమ విఫలం.యువకుడు సూసైడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాలనూరు మండలం. కొత్తపల్లి గ్రామం.ప్రేమించిన అమ్మాయి దక్కట్లేదని ఆత్మహత్య చేసుకున్న ఘటన మాగనూరు మండలం.కొత్తపల్లి. గ్రామంలో జరిగింది. ఎస్సై. అశోక్ బాబు తెలిపిన వివరాలు.. కొత్తపల్లికి చెందిన శంకర్.19 బంధువుల అమ్మాయిని కొన్ని రోజులుగా ప్రేమిస్తున్నాడు. అమ్మాయి తల్లిదండ్రులు వేరే సంబంధాలు చూస్తుండటంతో తనకు అమ్మాయి దక్కదని ఇంట్లో ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని అన్న మహేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై. పేర్కొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:- సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ నాచారం, ఘట్ కేసర్ లలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన కాప్రా అప్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్ల ను శాసనమండలిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎంఎల్ఏ సుదీర్ రెడ్డి, ఎక్సైజ్ ఈఎస్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రంలో 14 కొత్త పోలీస్ స్టేషన్లను మంజూరు చేసిందని అన్నారు. అబ్కారీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు స్థలాలు అందించి వాటికి నూతన భవనాల నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి నివేదిస్తామని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణను సాధించుకునేందుకు, వీటి నియంత్రించేందుకు వీటి మూలాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం అక్రమ రవాణా, కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. గంజాయి డ్రగ్స్ తదితర వాటి నివారణ కోసం ఎక్సైజ్ శాఖ నిరంతరం అన్నివిధాల కృషి చేయాలన్నారు. కొత్తగా మంజూరైన అబ్కారీ స్టేషన్ల భవనాల కోసం స్థలాలు, నిర్మాణనికై నిధుల కోసం సీఎంతో సంప్రదించి మంజూరు చేయిస్తామన్నారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, వారిని చైతన్యవంతులను చేయాలన్నారు...

# షేక్ సుభాని కార్టూన్ కు కలెక్టర్ ప్రశంస



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

విజయవాడ లో మల్లెతీగ మాసపత్రిక ఆధ్వర్యంలో ఈ నెల 22,23 తేదీలలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో కార్టూన్ల ప్రదర్శన లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 275 కార్టూన్లు ప్రదర్శనకు వచ్చాయి.వీటిలో బహుమతి పొందిన కార్టూనిస్టులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా బహుమతులు అందించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుంచి పాల్గొన్న సీనియర్ కార్టూనిస్ట్ షేక్ సుభాని గీసిన కార్టూన్ ని యన్.టి.ఆర్.జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ప్రశంసిస్తూ షేక్ సుభాని ని శాలువతో సన్మానించి మెమెంటో,సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ,హైదరాబాద్, విశాఖపట్నం లకు చెందిన కార్టూనిస్ట్ లు అనేకమంది పాల్గొన్నారు.

# జిపిఎస్ వెంకటాపురం లో మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్



**నివాస్ న్యూస్ అన్నపురెడ్డిపల్లి**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిత్యం మొక్కలు నాటుతూ పలువురు ప్రముఖులకు మొక్కలను బహుమతిగా అందిస్తున్న ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ సోమవారం నాడు అన్నపురెడ్డిపల్లి మండలం జిపిఎస్ వెంకటాపురం పాఠశాల నందు పాఠశాల విద్యార్థులతో కలిసి కొన్ని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏదైనాశుభకార్యం కానీ,పుట్టినరోజున,పెళ్లిరోజున ప్రతి ఒక్కరూఒక మొక్క నాటాలని కోరారు.అనంతరం ఆకులతో గణితంలోని ఆకారాలు, ఆంగ్లంలోని అక్షరాలు,అంకెలతోబొమ్మలనువిద్యార్థులతో చేయించి వాటిని వివరించారు.ఈ మేరకు పాఠశాలకు మొక్కలు వితరణ చేసినందుకు గాను హెచ్ఎం బి.కుమార్ మరియు సాహ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు చరవాణి ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# శాలిబండలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ : పాతబస్తీ శాలిబండలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. లాల్ దర్వాజ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూంలో సోమవారం రాత్రి భారీగా మంటలు చెలరేగాయి. పెద్ద మొత్తంలో ఆస్థి నష్టం సంభవించింది. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ఎనిమది ఫైర్ ఇంజిన్లతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. రెండు అంతస్తుల్లో గోమతి ఎలక్ట్రానిక్స్ షోరూం ఉంది. ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలకు మంటలు వ్యాపించడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. మంటల ధాటికి రిఫ్రిజిరేటరల్లోని సిలిండర్లు పేలాయి. సమీప దుకాణాలకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

# మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

## ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం
## రూ.8.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
## ఆలయ విస్తరణకు 30 ఎకరాల భూమి కేటాయింపు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 24**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతోపాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మింపచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ. 8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు.సోమవారం ఐ.ఎస్.జగన్నాథపురం పర్యటనలో భాగంగా జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం రూ. 3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షిణ మండపానికి, రూ. 3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ. 1.5 కోట్లతో మరమ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరశీలించారు. 30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత

శతాబ్దాల చరిత్ర కలిగిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది.పవన్ కళ్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల భూ కేటాయింపుకి సంబంధించిన పత్రాలు సోమవారం పవన్ కళ్యాణ్ ఆలయ అధికారులకు అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్ కి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేశారు.

పూల వర్షం, హారతుల స్వాగతం

అంతకు ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఐ.ఎస్. జగన్నాథపురం వచ్చిన పవన్ కళ్యాణ్ కి ప్రజలు దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. రాజవరం, యర్రంపేట, గవరవరం, ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామాల్లో ఆడపడుచులు పవన్ కళ్యాణ్ కి హారతులతో స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు. పలువురు తమ సమస్యలను తెలియచేసేందుకు ముందుకు రాగా వారి వద్దకు వెళ్ళి వినతి పత్రాలు స్వీకరించి, వివరాలు తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో పొలాల్లో పని చేసుకుంటున్న కూలీలను ఆప్యాయంగా పలకరించి, వారితో ఫొటోలు దిగారు.

# సమాజంలో మార్పు తేవడానికే నైతిక విలువలతో కూడిన విద్య

## మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు తెస్తున్నాం
## పెట్టుబడులతోపాటు నైతిక విలువల్లోనూ అగ్రగామిగా నిలుపుతాం
## తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులదే
## నైతిక విలువలపై రాష్ట్రస్థాయి విద్యాసదస్సులో మంత్రి లోకేష్

**విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 24**

విజయవాడ నైతిక విలువల ద్వారా సమాజంలో మార్పు తేవాలని చంద్రబాబు నిర్ణయించారు, ముఖ్యమంత్రి నన్ను పిలిచి సమాజంలో నైతిక విలువలు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ని కేబినెట్ ర్యాంకుతో నియమించారు. ఇది ఒక పవిత్రమైన బాధ్యత అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నైతికవిలువలపై రాష్ట్రస్థాయి విద్యా సదస్సు లో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వద్ద లైఫ్ లాంగ్ లెర్నర్ ను నేను. నేను అనేకమంది వ్యక్తులను కలిసినపుడు అంతా కేబినెట్ ర్యాంకు హెూదా కావాలని కోరుకునేవారు, అలాంటిది చాగంటి గారికి కేబినెట్ ర్యాంకు ఇచ్చినా కనీసం కప్పు కాఫీ కూడా తాగలేదు. ప్రభుత్వ వాహనం ఉపయోగించలేదు. ఆయన సెల్ ఫోన్ బిల్లు కూడా ఆయనే చెల్లిస్తున్నారు. అలాంటి గొప్ప వ్యక్తిద్వారా ఈరోజు నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించి మీ భవిష్యత్తు కోసం అందిస్తున్నాం.



నైతిక విలువల ద్వారానే ఉత్తమ పౌరులు

మట్టి కుండలా మారుతుంది, శిల శిల్పంలా తయారవుతుంది. చిన్న విత్తనం పెద్ద చెట్టుగా ఎదుగుతుంది. అలాగే బడిలో పిల్లలు చదువుతో పాటు నైతిక విలువలు నేర్చితే సమాజంలో ఆశిస్తున్న మార్పును సాధించగలుగుతాం. అణుశక్తి ని బాబులా వాడటం వల్ల హిరోషిమా, నాగసాకీ నగరాల్లో ఎంత వినాశనం జరిగిందో అందరం చూశాం. అదే అణుశక్తిని విద్యుత్ తయారీకి వాడితే దేశానికి వెలుగు, అభివృద్ధి లభిస్తుంది. అలాగే పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపైనా ఉంది.

మహిళలను గౌరవించాలి

మహిళలను, పెద్దలను గౌరవించాలి. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా నాకు ఈ నైతిక విలువలు నేర్పారు మా తల్లి భువనమ్మ. నా చిన్ననాటి నుంచీ ఆమె నాకు క్రమశిక్షణ నేర్పించారు. ఆమె ఎప్పుడూ కష్టపడాలి, నీవంతు ప్రజలకు సేవచేయాలని మాత్రమే చెప్పారు. ప్రభుత్వంగా చేయాల్సింది మేం చేస్తాం. చాగంటి. లాంటి గొప్ప వ్యక్తులతో పుస్తకాలు రూపొందిస్తాం. కానీ అది సరిపోదు. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. తల్లిదండ్రులుగా మనపై ఉన్న పెద్ద బాధ్యత ఇది. తెలుగుభాషలో కొన్ని వాడుక పదాలు ఉన్నాయి. . గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, అడపిల్లలా ఏడవొద్దు అని ఎవరైనా తక్కువగా మాట్లాడితే నాకు చాలా బాధ కలిగేది. అలాంటి మాటలకు పూర్తిగా ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా మా లోకేష్ అన్నకు చెబుతామని చెప్పండి. మహిళలను గౌరవించినపుడే సమాజం బాగుపడుతుంది సినిమాల్లో, వెబ్ సీరీస్‌ల్లో మహిళలను అవమానించే డైలాగులు, సన్నివేశాలు ఉండకూడదు అని సిఎం, ఉప ముఖ్యమంత్రి గారితో చర్చించాను.

సమాజంలో మార్పు కోరుకుంటున్నా

నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత పాఠ్య పుస్తకాలు పరిశీలించాను. అందులో ఇంటి పనులు చేస్తున్న ఫోటోలన్నీ మహిళలవే కనిపించాయి. వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి, 50%-%50గా మార్పు చేశాము. పనులు చేస్తున్న మగవారి ఫోటోలు కూడా 50 శాతం పెట్టాం. ఇంటిపనుల కూడా ఇద్దరూ సమానంగా చేయాల్సి ఉంది. నేను అమెరికాలో చదుకునేటప్పుడు నా భార్య బ్రహ్మణి నేను ఇంటిపనులు చెరోసగం చేసేవాళ్లం. మాకు ఎలాంటి భేషజం లేదు. అలాంటి మార్పు సమాజంలో రావాలని బలంగా నమ్ముతున్నా. యువగళం పాదయాత్రలో ఒక చిన్న పిల్లవాడు పసుపు రంగు టీ షర్ట్ వేసుకుని వస్తే నాకు బాధ కలిగింది. చిన్నవయసులో పార్టీరంగులు వద్దని వారించాను. పిల్లల్లో నాకు దేవుడు కన్పిస్తాడు. చంద్రగిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్నపుడు ఒక తల్లి నన్ను కలసి తన బాధ చెప్పుకుంది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఆమె పెద్ద కుమార్తెను గంజాయికి బానిస చేసి 30రోజులు వాడుకున్నారు. రాయవెల్లూరు సిఎంసి 'De-addiction కేంద్రానికి పంపడానికి మీరు సహాయం చేయండి అని అడిగింది. అందుకే ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాం. దీనిని సీరియస్ గా తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

విద్యాశాఖను ఛాలెంజ్ గా స్వీకరించా

నేను విద్యాశాఖ బాధ్యత తీసుకుంటున్నానని అన్న వెంటనే చాలామంది "కఠినమైన శాఖ నీకు ఈ చాలెంజ్ అవసరమా? టీచర్ యూనియన్లు, స్టూడెంట్ యూనియన్లు ఉంటాయి అని అన్నారు. కానీ జీవితమే ఒక ఛాలెంజ్. మార్కులు తక్కువ వచ్చాయని, తల్లిదండ్రులు మందలించారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధ కలిగిస్తోంది. 2019 ఎన్నికల్లో నేను మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఒక్కరోజు బాధ, ఆవేదన కలిగింది. రెండోరోజు నుంచి ఆ అపజయం నాలో కసి పెంచింది. అయిదేళ్లు కష్టపడి వారి మనసు గెలవాలని నిర్ణించుకుని ప్రజల్లోకి వెళ్లాను. అనేకమంది అవమానించినా వెనుకడుగు వేయలేదు. ఒక లక్ష్యం పెట్టుకుని పనిచేస్తే సాధించే శక్తి దేవుడు మనకు ఇస్తాడు. 2024 ఎన్నికల్లో తిరిగి అదే నియోజకవర్గంలో నేను 91వేల మెజారిటీతో గెలుపొందాను. అదే స్ఫూర్తితో విద్యాశాఖ మంత్రిగా బాధ్యత స్వీకరించాను. తరతరాలుగా టీచర్లు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించా. టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తెచ్చాను. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తీసుకువచ్చాను. ఒక్క లిటిగేషన్ లేకుండా కేవలం 150రోజుల్లో మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీచేశాం.

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టండి

కెజి నుంచి పిజి వరకు కరిక్యులమ్ ప్రక్షాళన చేస్తున్నాం. అందులో ఇప్పటికే తొలి అడుగు వేశాం. పిల్లలకు అందించే బ్యాగులు, పుస్తకాలు, బెల్ట్ లపై రాజకీయపరమైన ఆనవాళ్లు లేకుండా చేశాం. వాటిపై ఎక్కడా మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఫోటోలు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్స్ అందించాం. డొక్కా సీతమ్మ, పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రతిశనివారాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించాం. మేము బాధ్యత గల ప్రభుత్వంగా పనిచేస్తున్నాం. ఎంతోమంది మహనీయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థానాలకు చేరుకున్నారు. మీ అందరిలో ఆ శక్తి ఉంది. తల్లిదండ్రులు ఎంతో త్యాగం చేసి ప్రతిరూపాయి మీకోసం ఖర్చుపెడుతున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. సమాజంలో నైతిక విలువలు చాలా అవసరం. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి సందర్భంగా కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సహా ఎంతోమంది ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమం పూర్తయ్యాక అక్కడి విద్యార్థులంతా నిలబడి ఎవరి బాటిల్, గ్లాస్ తీసుకుని చిన్న పేపర్ కూడా లేకుండా చెత్తబుట్టలో వేశారు. అలాంటి మార్పు మనందరిలో రావాలి. అప్పుడే ఆశించిన సమాజాన్ని సాధించుకోగలం.

మాకు చాగంటి దిశానిర్దేశం చేయాలి

మాకు మార్గదర్శకత్వం ఇచ్చి నడిపించాల్సిన బాధ్యత చాగంటి పై ఉంది. 42ఏళ్ల వయసులో నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాను. దీనిని ప్రజలు నాపై పెట్టిన పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నా. మీ డైరక్షన్ లో పనిచేయడానికి విద్యాశాఖ యంత్రాంగ యావత్తు సిద్ధంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలను అన్ని జిల్లాలు, పార్లమెంటు నియోజకవర్గాలు, అసెంబ్లీ కేంద్రాల్లో నిర్వహించాలన్నది నా ఆలోచన. కేవలం ఉపాధ్యాయులు, పిల్లలతోనే కాకుండా ప్రజలను కూడా భాగస్వాములను చేసి చైతన్యం తీసుకురావాలి.. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సాధనలో నెం.1గా చేయాలని మేమంతా తపనతో పనిచేస్తున్నాం. నైతిక విలువలు కూడా ఉన్నపుడు ఎపి అన్నిరంగాల్లో అగ్రగామిగా తయారవుతుంది, అందుకు మీరు మాకు మార్గదర్శకత్వం వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'విలువల విద్యా సదస్సు

## హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.




**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 24**

పిల్లల్లో మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి మహిళలను గౌరవించినప్పుడే సమాజం బాగుంటుంది. వెబ్ సిరీస్‌ల్లోనూ మహిళలను అగౌరవంగా చూపించకూడదు.. మా ప్రభుత్వం డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించింది. మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్యలు సరికాదు.. జీవితంలో అవమానాలు సహజం. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలం. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించాం.. విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నాం. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు, పార్టీ రంగులు లేవు మంత్రి నారా లోకేష్

# భూ వివాదం అక్క కుటుంబాన్ని ట్రాక్టర్‌తో తొక్కించిన తమ్ముడు





**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 24**

సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాకత్ గూడెంలో భూ వివాదం అక్క కుటుంబాన్ని ట్రాక్టర్‌తో తొక్కి చంపేందుకు తమ్ముడు ఉపేందర్‌రెడ్డి కుట్ర అక్కతో పాటు ఇద్దరు మేనకోడళ్లను ట్రాక్టర్‌తో ఢీకొట్టే ప్రయత్నం.. ఈ ఘటనలో స్వల్ప గాయాలతో తప్పించుకున్న బాధితులు నిందితుడు ఏపీలోని కృష్ణా జిల్లా తిరువూరులో బిఎస్ఎన్ఎల్ లో పనిచేస్తున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మునగాల పోలీసులు

# ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన

**హైదరాబాద్, నివాస్ న్యూస్**

నవంబర్ 24 ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల ముఖ్యమంత్రులకు బహిరంగ లేఖ రాసింది. మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణపై తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొంది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది.




మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది..

# విజయవాడ సమాజంలో మార్పు తేవడానికే నైతిక విలువలతో కూడిన విద్య



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు తెస్తున్నాం. పెట్టుబడులతోపాటు నైతిక విలువల్లోనూ అగ్రగామిగా నిలుపుతాం. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులదే నైతిక విలువలపై రాష్ట్రస్థాయి విద్యాసదస్సులో మంత్రి నారా లోకేష్

# హైదరాబాద్ ఐదో రోజుకు చేరిన ఐబొమ్మ రవి కస్టడీ విచారణ.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

నేటితో రవికి ముగియనున్న పోలీస్ కస్టడీ.. నాలుగు రోజులుగా రవిని విచారిస్తున్న పోలీసులు. విచారణలో పొంతనలేని సమాధానాలు చెప్పిన రవి.. డేటా విదేశాల్లో ఉందని చెప్పిన ఐబొమ్మ రవి. విదేశాల్లో సర్వర్లు, ఐబొమ్మ సిబ్బందిపై పోలీసుల ఆరా.. 3 నెలలుగా ఐబొమ్మ రవి కదలికలపై పోలీసుల నిఘా. తన అరెస్టు ముందే ఊహించానని చెప్పిన ఐబొమ్మ రవి.. ఇన్ఫోటెక్ పేరుతో డొమైన్ కొనుగోలు చేసిన రవి. పైరసీ మొత్తం తాను ఒక్కడినే చేశానంటున్న రవి వెబ్ డిజ్కెనింగ్ నాలెడ్జ్‌తో అన్నీ తానే చేశానన్న రవి.హార్డ్ డిస్క్‌ల్లో సినిమాలు మాత్రమే ఉంచి మిగిలిన డేటా మొత్తం మాయం చేసిన రవి. రవి అకౌంట్లు, క్రెడిట్ కార్డుల వివరాలతో పలు బ్యాంకులకు మెయిల్స్ పంపిన సీసీఎస్ పోలీసులు.

# భూములను లాక్కుంటే ఊరుకోం

గుర్ల (విజయనగరం జిల్లా) : విజయనగరం జిల్లా గుర్ల మండలం ఏర్పాటు చేయనున్న సూపర్ స్మెల్టెర్స్ లిమిటెడ్‌కు 1085 ఎకరాలు కేటాయిస్తూ విడుదల చేసిన జిఒఎంఎస్ నెంబర్ 221ను ఉపసంహరించుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా మండలంలోనిలో కెల్ల, బెల్లానపేట, దమరసింగి, వల్లాపురం, మన్యపురిపేట, ఎస్ ఎస్ ఆర్ పేట గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన సోమవారం గుర్ల మండలంలోని కెల్ల జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

# రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క





**ములుగు/జంగాలపల్లి నివాస్ న్యూస్ నవంబర్ 24**

సోమవారం ములుగు మండలం లోని జంగాలపల్లి గ్రామం లో 20 కోట్ల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ రహదారి కి.టి . 0/0 నుండి 17/0, 19/5-24/030 వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి శంకుస్థాపన చేశారు. జంగాలపల్లి క్రాస్ వద్ద ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయం వెళ్ళే మార్గం గుర్తుగా సుందరీకరణ చిహ్నాలను ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కానూరు అశోక్ గౌడ్,అధికార ప్రతినిధి కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి అశోక్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# వర్సిటీలో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

ఎఎన్‌యు : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గుంటూరు జిల్లా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ పోటీలు అండర్ -14, 16 బాలబాలికలు విభాగాల్లో సోమవారం ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రారంభించిన గుంటూరు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్, మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికలు కూడా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో ముందంజలో ఉండాలన్నారు. క్రీడల ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిం చవచ్చని, క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడు తుందని చెప్పారు.

# అమరావతి ఎల్లుండి ఏపీ అసెంబ్లీలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ

## 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థుల ఎంపిక.




**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 24**

రాజ్యాంగం ఆమోదం పొంది 76 ఏళ్లు అయిన సందర్భంగా అసెంబ్లీ తరహాలోనే మాక్ అసెంబ్లీ నిర్వహణ. అసెంబ్లీ గేట్ బయట పార్కింగ్ ప్రాంతంలో అసెంబ్లీ నమూనా. 26న జరిగే మాక్ అసెంబ్లీలో ముందుగా ప్రొటెం స్పీకర్ ఎన్నిక.. ఆ తర్వాత స్పీకర్ ఎన్నిక, తర్వాత మాక్ అసెంబ్లీ సమావేశాలు. అసెంబ్లీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం.. హాజరుకానున్న మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు.

# నేడు సచివాలయంలో సీఎం చంద్రబాబు కీలక సమీక్ష



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

కొత్తజిల్లాల ఏర్పాటు,జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై..మ.12:30 గంటలకు మంత్రులతో చంద్రబాబు సమావేశం. మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటుతో పాటు.. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై నిర్ణయం తీసుకోనున్న ఇప్పటికే ప్రజల అభ్యంతరాలను సేకరించిన మంత్రులు. మంత్రుల కమిటీ ప్రతిపాదనపై నేడు చంద్రబాబు నిర్ణయం.

# ఇవాళ వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



**వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 24**

అక్షయపాత్ర ఫౌండేషన్వ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మిడ్ డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం కొడంగల్ నియోజకవర్గంలో రూ. 10300 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం అనంతరం బహిరంగసభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి.

# ఆయుధాల విరమణపై మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సంచలన లేఖ రాసిన మావోయిస్టులు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
COMMUNIST PARTY OF INDIA (MAOIST)
(महाराष्ट्र-मध्यप्रदेश-छत्तीसगढ़ स्पेशल जोनल कमिटी)

प्रेस विज्ञप्ति दिनांक- 22 नवंबर 2025

[illegible]

इसके बाद हम एक और प्रेस विज्ञप्ति जारी करेंगे और हत्यार त्यागने की निश्चित तारिख की घोषणा करेंगे।

हम, हमारे साथी सोनु दादा और सतीश दादा से भी यह अनुरोध करते हैं कि, वे हमारी बात को तीनों राज्यों की सरकार के पास रखें, और हमें पर्याप्त समय देने की मांग रखें। हम, जनहितैषी जनप्रतिनीधियों से, पत्रकारों से और यु-ट्युबर्स पत्रकारों से भी यह अनुरोध करते हैं कि वे इसमें सरकार और हमारे बीच मध्यस्तता करें और हमारे अपील पर गौर करने के लिए सरकार से बात करें। इसके अलावा वे अपने यु-ट्युब चैनलों पर भी इस समाचार को कवर करें। हम चाहते हैं कि वे इस मामले में MMC जोन में उसी तरह की भूमिका निभाएं, जिसतरह उन्होंने छत्तीसगढ़ और महाराष्ट्र में निभाया था।

प्रवक्ता,
महाराष्ट्र-मध्यप्रदेश-छत्तीसगढ़ स्पेशल जोनल कमिटी
भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

రాష్ట్రాల్లో చేస్తున్న కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే, ఆయుధాల విరమణ తేదీని ప్రకటిస్తామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు మావోయిస్టు పార్టీల లేఖ ఈ నిర్ణయంపై అంతర్గతంగా చర్చించుకునేందుకు, ఫిబ్రవరి 15వ తేది 2026 వరకు తమకు సమయం ఇవ్వాలని లేఖలో పేర్కొన్న మావోయిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఎంఎంసీ జోన్లో ఉన్న మావోయిస్టులు అందరూ సామూహికంగా లొంగిపోతామని ప్రకటన.

# కోకాపేటలో ఎకరం 137 కోట్లు! ప్రభుత్వ వేలంలో రికార్డు స్థాయి ధర




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

హైదరాబాద్‌లోని కోకాపేట ప్రాంతంలో భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. తాజాగా సోమవారం జరిగిన వేలంలో ఎకరం ధర అత్యధికంగా రూ.137.25 కోట్లు పలికింది. ప్లాట్ నెంబర్ 17, 18 స్థలాల వేలంలో ఈ రికార్డు ధర నమోదైంది. ప్లాట్ నెంబర్ 17లో 4.59 ఎకరాలు, ప్లాట్ నెంబర్ 18లో 5.31 ఎకరాల చొప్పున మొత్తం 9.9 ఎకరాల భూమిని వేలం వేశారు. ఈ 9.9 ఎకరాల భూమి ద్వారా ప్రభుత్వానికి ఏకంగా రూ.1355.33 కోట్ల ఆదాయం వచ్చింది.

# మామా హైదరాబాద్ వచ్చా కలిసి తాగుదాం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

మిత్రుడికి మెసేజ్ పంపడంతో, దొరికిపోయిన ఐ బొమ్మ రవి హైదరాబాద్ –ఇటీవల పైరసీ నేరం పేరిట అరెస్టయిన ఇమంది రవిని దర్యాప్తు చేస్తున్న పోలీసులు రవి ఈఆర్ ఇన్ఫోటెక్ సంస్థ పేరిట డొమైన్లు కొనుగోలు చేసినట్లు, ఆ డొమైన్లకు అనుగుణంగా ఉన్న ఫోన్ నంబర్‌పై నిఘా పెట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు విదేశాల్లో ఉంటూ, అప్పుడప్పుడు హైదరాబాద్ వచ్చి, ఒక స్నేహితుడితో కలిసి పార్టీ చేసుకుంటాడని గుర్తించి, రవి హైదరాబాద్ వస్తే చెప్పాలని అతనికి ఆదేశాలు ఇచ్చిన పోలీసులు ఇటీవల ఫ్రాన్స్ నుండి హైదరాబాద్ వచ్చి, "మామా హైదరాబాద్ వచ్చా..కలుద్దాం" అంటూ స్నేహితుడికి మెసేజ్ పంపిన రవి దీంతో రవి హైదరాబాద్ వచ్చినట్లు నిర్ధారించి, అదుపులోకి తీసుకున్న పోలీసులు

# తిరుమల ఘాట్ రోడ్డులో కారు బోల్తా



**తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 24**

తిరుమల కొండపై నుంచి తిరుపతికి వస్తున్న ఓ కారు బ్రేకులు ఫెయిల్ కావడంతో మొదటి ఘాట్ రోడ్డులో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. సోమవారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో తమిళనాడుకు చెందిన నలుగురు భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన వాహనానికి ముందు వెనుక వాహనాలు లేకపోవడంతో ఘోర ప్రమాదం తప్పిందని స్థానికులు వివరించారు. కారును అధికారులు తిరుపతికి తరలించారు.

# పల్నాటి ఉత్సవాల్లో చివరిరోజు అపశృతి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కారంపూడి : పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో చివరి రోజైన ఆదివారం జరిగిన కల్లిపాడు ఘట్టంలో అపశృతి చోటుచేసుకుంది. దైవాలు (విగ్రహాలు) కడిగేందుకు ఆచారవంతులు నాగులేరులో దిగే సమయంలో విద్యుత్ వైరు తెగి నీటిలో పడింది. అప్పటికే నీటిలో దిగిన ఇద్దరు ఆచారవంతులైన పల్లపు జాలానరసింహం (45), అంకారావుకు షాక్ కొట్టి పడిపోయారు. ఇది గమనించిన కొందరు పెద్దగా కేకలు వేయడంతో మిగతావారెవ్వరూ నీటిలో దిగలేదు. తర్వాత విద్యుత్ సరఫరాను నిలిపేయించి%ా% పడిపోయిన ఇద్దర్నీ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా జాలా నరసింహారావు మృతి చెందాడు. అంకారావుకు ప్రాథమిక వైద్యం అనంతరం నరసరావుపేటకు తరలించారు. మృతుడు చిలకలూరిపేటకు చెందిన వ్యక్తి కాగా భార్య, ఇద్దరు పిల్లలున్నారు. క్షతగాత్రుడు అంకారావు ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సాధారణంగా విగ్రహాలను కడిగే సందర్భంలో భారీగా ఆచారవంతులు, జనం నీటిలో దిగుతుంటారు. ప్రస్తుతం ముందుగానే స్థానికులు అప్రమత్తం చేయడంతో భారీ ముప్పే తప్పినట్లయింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యు, విద్యుత్ శాఖాధికారులు ఘటనా స్థలికి చేసుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# రాష్ట్రపతి భవన్ లో భారత ప్రధాని న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

## ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్





న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24

న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్‌లో భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వారి పదవీ కాలం విశిష్టంగా, ప్రభావవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# రేషన్ కార్డు ఉంటే మీ ఇంటికే చీర 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు అందజేస్తాంమంత్రి పొన్నం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 24**

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ...ముఖ్యంగా ఆడబిడ్డల. ఆర్థిక స్వావలంబనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి.. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు ఈ చీరలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలోని కోహెడలో జరిగిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత లక్ష్యంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగి.. 18 ఏళ్లు నిండిన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుతో చీరలను పంపిణీ చేస్తామని.. మహిళా సంఘంలోని మహిలళే ఇంటికి వచ్చి బొట్టు పెట్టి అందజేస్తారన్నారు. ఆడబిడ్డలకు ఏ కష్టం రానివ్వమని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ కార్యక్రమాలను వేగంగా ప్రారంభించిందని తెలిపారు.మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు.. వారికి పది సంవత్సరాల పాటు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా.. మహిళా సంఘాలు ఆర్థిక వృద్ధిని సాధించేందుకు వీలుగా పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తున్నామని వివరించారు. ఈ చీరల పంపిణీ అనేది పథకం మాత్రమే కాదని.. మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని, వారికి అందించే 'సారె' (బహుమతి)ని సూచిస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఇదిలా ఉండగా.. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు అందిస్తామని ప్రకటించినప్పటికీ... క్షేత్ర స్థాయిలో కొన్ని గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల అధికారులు మహిళా సంఘంలో సభ్యత్వం ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తుండటం, రేషన్ కార్డు ఉన్నప్పటికీ సంఘంలో లేని అర్హులైన మహిళలకు చీరలు అందకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు మాత్రం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ చీరలు పంపిణీ చేయాలని స్పష్టం చేస్తున్నప్పటికీ.. పంపిణీ ప్రక్రియలో లోపాల వల్ల కొంతమంది అర్హులకు అన్యాయం జరుగుతోందని ఆయా గ్రామాల మహిళలు తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి.. క్షేత్ర స్థాయిలో పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా. సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళా లోకం కోరుతోంది.

# పుచ్చ లేచిపోద్ది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్

## నిరంజన్ రెడ్డికి మూడు ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని కవిత ఆరోపణ
## ఆయన అవినీతి కేసీఆర్‌కు తెలియదా అని సూటి ప్రశ్న
## హరీశ్ వల్లే నిరంజన్‌పై కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదన్న కవిత

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



నవంబర్ 24 మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను ఉద్దేశించి "పుచ్చువంకాయ, సచ్చు వంకాయ" అంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని, మరోసారి ఇలా పిచ్చిగా మాట్లాడితే "పుచ్చ లేచిపోతుంది" అని ఘాటుగా హెచ్చరించారు. తండ్రి వయసు వారన్న గౌరవంతో ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నానని, ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.

'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత, నిరంజన్ రెడ్డిపై సంచలన అవినీతి ఆరోపణలు చేశారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మూడు ఫామ్‌హౌస్‌లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. అందులో అసైన్డ్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. కృష్ణా నది కాలువ సైతం ఆయన ఫామ్‌హౌస్ నుంచే వెళ్లేలా మళ్లించుకున్నారని స్థానికులు చెబుతున్నారని అన్నారు.

ఈ అవినీతి వ్యవహారాలు కేసీఆర్‌కు తెలియవా? లేక హరీశ్ రావు అడ్డుపడి కేసీఆర్ దృష్టికి వెళ్లకుండా కాపాడారా? అని కవిత నిలదీశారు. నిరంజన్ రెడ్డి అవినీతిపై ఇక్కడి చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని, మీడియా ముఖంగా ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళుతున్నానని తెలిపారు.

అదే సమయంలో, నిరంజన్ రెడ్డి అవినీతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. హరీశ్ రావుకు సన్నిహితుడు కావడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత, ఆ పార్టీలో ఉద్యమకారులు ఉండలేక సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.